
ఓం శ్రీ సాయిరాం

శ్రీ సాయి సుదర్శనగీత

స్థితి పటలం

విజ్ఞా రాజ నామ ధేయ వినతింతుము



ఓం శ్రీ పరమాత్మనే నమః

సాయి శివహరి ఓం

శ్రీసాయి సుదర్శన గీత

## ద్వాదశ అధ్యాయము - భక్తి యోగము, దివ్య శక్తులు

(1) (03-11; అరవై ఆరవ రోజు)

| | |
|---|---|
| 1. | గన గన నెంతటి ఘనుల గంటి.... కంటి ముందటి ఆకలి జీవి గనరు అర్పించ శిలలను, వెచ్చించే ఆర్జనేల రొట్టె ముక్కొకటి పెట్టిన బిక్ష గాదే....! |
| 2. | ఒక్క పొద్దుల నిక్కంబు మానవయ్యా, కనలేవు నను: ఆకలి క్షోభింప ఆత్మ పరమాత్మ నేల గాంచ గలదు? |
| 3. | కోవెల లేల కనకపు సింహాసనం బేల.... కోరిన దీపమై వెల్గనా నీ గుండెల్లో కన్నులుండి కాంచలేని కబోది వైతివి శ్రద్ధా సబూరీలు చూపగలేక....! |

(౨) (04-11; అరవై ఏడవ రోజు)

| | |
|---|---|
| 4. | సుశ్రీల వెదజల్లు చిన్ని భక్తుడా శిరిడీన నీకు స్వాగతం, అన్నన్న వస్తున్నావా నీకిదేనా సుస్వాగతంబు<br>శుభంబుల్ మీ చిన్ని సంసారంబు చింతల్ బాపి సుశ్రీల వెలయ నీకిదే స్వాగతం....! |
| 5. | చిన్ని తండ్రి! నీ వస్తున్నావని విన్నా నిల్చావే అలా, చిన్న బోతున్నావే అలా!<br>నే నీ సాయిని, నిత్యం నీ తలుపు తట్టి, నీ తలపు నుండి ప్రతి క్షణము పిలిచే నీ శ్రీసాయినే....! |
| 6. | నా సుశ్రీ సౌభాగ్యంబు గని నా కీర్తిని విని అలా నిలుచుండి పోకు తిన్నావా కన్నా! పొట్టకింత తిండి<br>ఆకలి పొట్ట కోరదే క్షణం ఆత్మ సంధాన యోగం! పరమాత్మ పాదం....! |
| 7. | నీవు నా చిన్ని తండ్రివి.. నీ..వస్తున్నావని విన్నా.. వచ్చి చూస్తున్నావని చూస్తున్న....! |
| 8. | రా! రా! రయమున రా! నీ భయంబుల బాప నే నభయం నిస్తూ అలా అలా నిల్చున్నా నేను నీ సాయినే..! |
| 9. | నా ఈ కీర్తి సౌభాగ్యముల్ నావి కావు నే నేనాడు కోరలేదు ఈ ఇచ్చల్ ఇంద్రియ భోగములు వాంఛలు నీ<br>అధమాధమ మానవులకే గాని నా కేనాడు వర్తింపవు....! |
| 10. | ఇచ్చెదన్ పిలిచి వరంబుల్ వచ్చెద నన్నావే సన్నిధికి నేడేటికిటు చిన్నిబోతివి శిరిడీ చూసి<br>నీవు నా అతిథివి ఆకలిగొని ఉన్నావు ముందు నీ కడుపు కింత! ఆపై నా పాదముల చెంత....! |
| 11. | నన్నేటికి చూసేవు మరి మరి నీ వీనాడు చూస్తున్న నిలిచి ఇది దివి కాదు, భువినే!<br>నే నీ శిరిడీనాథుండనే నే నీ గృహమేధినై  ఆహ్వానించితి....! |
| 12. | నీ కోరకు పట్టెడు తృప్తి పెట్టెల నిండుగ నిచ్చెదన్, ఇకనైన శాంతించుము పది నిముషముల్ పరమాత్మను<br>వేడుము పరి తృప్తుండవై నీ ఆకలి పొట్టనేలా అపెదవు! చిన్న బోవుదు శిరిడీ చూసి...! |
| 13. | దీవించిన నాడు చాలలేదనే నీ జీత భత్యముల్ ఏడ్చిన నేడుపు నిక చాలు, పది నిముషముల్ నిలిచి<br>పరమాత్మన్ తలచి దరి జేరవే నీ దరిద్ర బాధలు నీ తాపత్రయ కీలలు నిక నా దరిని సేరబోవు...! |
| 14. | జీవన ముక్తిని సేతు మురళీ మోహనునై నిలుతు నిల్చెద వేటికి ఉన్న చోటనే శిరిడీ చూసి చిన్న బోయెదవే.! |
| 15. | పరమ పవిత్రమైన ఈ నేలలో ఏ పథమున పోయిన నా పదములే నడచిన గుర్తుల్ గురి యుంటే చూసి<br>తరించుకో మది ఉంటే నన్ను మనసున నిలిపి పూరింపుము నీ జీవిత మురళి సాయి సంగీత మధురిమల్<br>ప్రతి క్షణము విన్పించు నేల ఇది ఏలకో చిన్న బోయెదవు తరించలేక శిరిడీ చూసి చిన్నబోకు...! |
| 16. | నేను మురళీధరుండనై నిల్చిన చోటు నా నెచ్చెలులు కూరిమి శిష్యుల్ నిచ్చట సంభాషించిన పల్కుల్<br>నేమని చెపుదు నాటి ప్రియ భాషణల్ ఇచ్చలు కావివి పచ్చి సత్యముల్...! |
| 17. | పదే, పదే వినిపించుట లేదే వినిపింప కున్నన్ నీకున్ చెపుట నా ధర్మం గదా అడుగడుగో శ్యామా, ప్రియ |

| | |
|---|---|
| | సఖుండు అందే కూర్చున్న భీమా, లేరే ఈనాడు ఎచట నీకు కాన్పింప కున్నన్ కనిపింప చేతును, నా కథ వినిపింప జేతున్...! |
| 18. | అదిగో మసీదు నందున్నది తులసి కోట నా ముందున్న గోడన్ నే కూర్చుని చూచుచుంటిన్ నీ రాకన్ నీ పోకన్, ఇంక నీ గుర్తుల్ మది తట్ట లేదే? అన్నా! నీ వున్నావా నాడు ఏ రూపంబులోనో...! |
| 19. | ముదిమిన్ బడే నీ వయసు మనసు పొరల్ విడదీయుమే, నీ కన్నులకు కట్టినట్లు<br>వినిపింతున్ రా! రా! రయంబున పరిగెత్తి రాక చిన్న బోవుదు వేల శిరిడీ చూసి...! |
| 20. | సంవత్సరముల్, ఆచంద్రార్కం నా కీర్తి పతాక ఏ నాడున్ అంతరించదు<br>తారా మండలముల్ చేరి తరలి వత్తు రీనాడు ఎందరో...! |
| 21. | ఆనాడే నీవన్న మాట "పిచ్చి ఫకీరు సాయి" అని ఫక్కున నవ్వగల వారేరి ఈనాడు! పక్కలు వాయ గొట్టనా చూడు చూడు ప్రత్యక్ష నారాయణుండనై సాయిరాముండనై కీర్తి నందు చున్న ననుగని పక్కకు రాక నిలిచి పోతివే, ఫక్కున నవ్వంగ నేనున్నా! నిన్నే మన్నా! నేను నీ సాయన్న శిరిడీ చూసి చిన్నబోదువే...! |
| 22. | ఈ కిరీటంబుల్, పట్టు శాలువల్, సుఖాసీనంబున్, అశ్వారోహణంబుల్ నేనాడు కోరలేదు, అవి నావి కానే కావు..మీ ముచ్చటల్ కొరకు నను ముందుకు నెట్టి ఎక్కించిన పల్లకి సేవలు..నను మీనుండి దూరము జేసెనేమో నని నేనాడున్ దరిన్ సేరనీయగ లేదు అందలం...! |
| 23. | ఓరి! అర్థక భక్తులారా కోరినానా నేను గొప్పగ చేసి నను జేరక లేక సాయిరాముండన్ జేర....<br>చేతనే మున్నదని చేదు పలుకు పలక నేలా...! |
| 24. | ఆనాటికిన్, ఈ నాటికి ఎక్కుటకు గద్దె చినిగిన కఫినీ, చేతన్ డొక్కు భుజముకు జోలి నిరంతరమై నిత్యమై నిలిచిన నాదు ఆస్తులు నా వారసులారా! మీరడిగిన నిత్తున్ నిరాశ్రయుల చేయనే నాటికిన్...! |
| 25. | చేరుము, చేరుము, నిశ్చేష్టుడవై నిలవక నా చెంతకు చేరు, నా చిన్న నాటి కథలన్ చెప్పన్<br>శిరిడీ చేరు, చిన్నబోయద వేల...! |
| 26. | ఆనాటి బాల్య క్రీడలు నా చిన్ననాటి సఖుల్ మరి మరి చెప్పెదన్, నిచటనే విశ్రమించిరి అదుగో<br>చుపింతురా రా నీ కనులకున్ కనిపింపవే ఆనాటి కథల్...! |
| 27. | సాయినాథుండనే వారి చెంత నున్న విశ్వనాథుండనై వారి హృదయ విపంచి మీటి విశ్వాంత రాళాన — విశ్వవిభుండనైన నన్ను జేరి విరాజిల్లు తుండిరీ నాడు, కాదా! ఆనాటి బృందావనం పరుగున జేరు నా పదము చెంతకు శిరిడీ చూసి చినబోక...! |
| 28. | అది మసీదు, అందే బృందావనం దరియన్ ద్వారకే వెలయ..<br>నీ కన్నులన్ కనుము, కాంక్షలు బాసి విన్పించున్ శిరిడీ నేల అణువణువు విశ్వ సంగీతాలను...! |
| 29. | పక్కనే చావడి ఉత్సవముల్, తప్పెట తాళముల్, కాహళ నాదముల్ రెట్టించిన నుత్సాహమున్<br>వేయింతల్ జనము వెంట రాగా నదే వైకుంఠనిలయం...! |

| | |
|---|---|
| 30. | పద పద కాంచుము పల్లకీ సేవ పరవశించగ బోతివే చింతలు బాపు ఈ ఒక నిముషమైన<br>పరుగు పందాల బ్రతుకు భారాల మోసి అలసిన ఓ భక్త మందార ఈ నిముషంబాటైనా ప్రశాంతుడవు<br>కమ్ము నిది శాంతి సౌధంబు, సుఖ సౌఖ్యాల నిలయంబు చేరి విశ్రాంతి నొందు...! |
| 31. | దుఃఖ హరణంబు దురిత దూరంబు అన్నన్నా! అవతలకి నెట్టు ఒక్క క్షణమన్న శాంతిని నింపుదునని<br>నిను రప్పించి నింత దూరంబు దర్శనంబు గను, నీ అలసిన బ్రతుకు లోన పరవశించు పది నిముషములన్న<br>విశ్రాంతి నిత్తు పద, పద శిరిడీ చూసి చిన్నబోకు...! |
| 32. | వేలాది భక్తు లొచ్చినన్ తొడ తొక్కెడి జన సందోహములను కనుగొందు, నిను ముందు, కూరిమిన్ గుర్చ,<br>నా భక్తుల్ నాకు ముద్దు బిడ్డలే రా! రా! ముద్దు కుమారా ముక్త కంఠముతో పిలిచితి...! |
| 33. | నను దర్శించి ముదము నొందు నీ  వేడున్నన్ నిన్ను  నిర్లక్ష్యం చేయలేదు పరుగున శిరిడీ రాక,<br>నీ దుఃఖముల పోక నిలబడి పోక, నను జేరు నందాక శిరిడీ చూసి చిన్న బోక...! |

(3)  (05-11; అరవైఎనిమిదవ రోజు)

| | |
|---|---|
| 34. | మనుజ జన్మకున్ సాఫల్యత కలుగున్ జేయునది కైవల్య పద మొక్కటే నా కైవల్యమున్ జేరు జీవుల్<br>ఏ నూటికిన్ ముస్నీట నీది చేరెడి వారొక్కరే సుమా...! |
| 35. | జ్ఞాన మార్గ సమూపార్జనే మోక్షర్హతకు మొదటి మెట్టు గాదే నా జ్ఞానము నీకు లోపించినన్ సముచిత<br>విజ్ఞానమున్ తెలిపి సరగున సరసిజ నయనున్ గన సద్గురువున్ గను, భగవంతున్ గను మార్గమున్<br>సాకల్యంబుగా చూపగల మార్గ దర్శకుండు కాదా! సాయినాథుడు...! |
| 36. | జ్ఞానమున్, మోక్షమున్ కలసినన్ అవినాభావ సంబంధమున్ గలిగి అలరారు జీవకోటి నంతయున్ గాదే<br>మహా మహోత్కృష్ట మైన ఈ జ్ఞానమున్ బడసి ఎందరు జన్మల్ విడిచి మరు జన్మ లేక తరింతురో<br>నా దగ్గరి దారి తెలుప ద్వారకే లేదా? |
| 37. | శరణన్న సద్గురువునైన సాయి కావగ పోడా? నీ నర జన్మకున్  అహంకారము<br>నువు అంకురించక మునుపే నర నరము జీర్ణమా గాదే? |
| 38. | జ్ఞానము నాకే పాటి లేదంచు నేటికే అహంకరించెదవు నీ కన్నన్ జేజేలు, పెద్దమ్మలు, పెద్ద యోచనా పరుల్,<br>ఆత్మ నిండుగా అలోచించి నహంకరించిన మహా మహుల్ మేనిన్ జొచ్చిన నంతనే సంకల్పముల్ విడనాడి<br>మాయా తెరలన్ నమ్మి, దేభ్యండై దేహ రీతి ప్రవర్తించుచున్...! |
| 39. | తా జేసిన వెనుకటి సంకల్పముల్ పురిటి సంధిన్ కొట్టగన్ మరిచి పుట్టిన నాడే పుట్టిన విపరీతపు<br>కాంక్షల ఘోర దురితాల దుష్కృత్యముల్....! |
| 40. | ధరణీ తలమున చేయుచు మరి తరించక రాని మార్గమున్ తప్పటడుగుల్ వేసి మరు జన్మకు<br>కారణ మవుదురే కాని, తరుణోపాయం కనగన్, సద్గురు సాయినాథున్ కనలేరు గదా...! |

| | |
|---|---|
| 41. | మాతృ గర్భంబునన్ పిండమై నిలచిన నీ అండమునన్ ఆలోచనముల్, ఆత్మావలోకనంబుల్ నాకము దాటి సేయుదువు గాని కన్ను దెరచి ధరణి పైబడు నంతన్ దేహంబు దేహాశ్రితుడ వైనంతనే ఔరా! నీ జ్ఞాన మెక్కడ పెట్టితివి నీల్గెదట వేటికి, నీ అహం నింకన్ అణగంగ బోవునే...! |
| 42. | మహా జ్ఞానివై విరాజిల్లు నీ ఆత్మ, పుడమిన్ బడు పుట్టుక తోనే మాయ తెరలు గమ్మి — మరు జన్మకు గారణంబు కపటపు రీతుల బోనడిచెదవా? ఔరా! అది నీపై చిమ్మిన కలి నీళ్ల ప్రభావమేమో? |
| 43. | ఎత్తిన జన్మనెత్తి, తీరగ లేని మీ పాపముల్ తీర్చ కొనంగ లేక, నా నెత్తిన రుద్ద నేర్తువటా! చిలుకకు చెప్పినట్టుల చిటి పొటి మాటల ననుచు చిన్నా! నేనున్నా! నీ సాయన్నా అనుచు పలురీతుల పల్కితి పరమ పదము జేర నీకున్, ద్వారక జేరు దారే లేదా సాయినాథుండు గావక పోడా...! |
| 44. | పరిత్రాణాయ సాధూనాం — పరి పరి రూపాల నన్ను శరణన్న పాలింతునని పచ్చి తెనుగునన్ మరి మరి జెప్పితిన్ — మరుగేటికిన్ పరుగున చేరుము! మరి జన్మేటికి, నీ బోటికి, ఈ పాటికి నా దారికిన్ జేరే దారేటికి తోచలేదో? దరియము ద్వారక సద్గురువు సాయినాథుం గనుము....! |
| 45. | మృచ్ఛల్, రొచ్చల్ మాయల్ మంత్రముల్, వాంఛల్, కంటకముల్ నీ కాననమున కన్నీరుకున్ గురి సేయున్ అన్నన్నా! నిను ఖస్సున చీల్చి, రక్తము పీల్చకుండెన్ నీ దారిన్ మళ్ళించకుండునే! మార్గ దర్శకుండ సాయినాథుండ, సద్గురుండ...! |
| 46. | ఈ మంత్రము మాటి మాటికిన్ చెప్పినన్ మరి జన్మకున్ కారకుండవు గాక నే రహదారికి జేర్చేటి సద్గురువు బాధ్యత వహించితి నిను సువర్లోకంబు జేర్చెదన్...! |
| 47. | నీవా! పసి కందువు! ఈ మాయా ప్రపంచ మంతటన్ మ్రింగన్ అహర హరము నోరావలించి అన్నా! నిను కబళించన్ నోరు తెరచి, ఆకలి చూపులు చూచు చున్నవే...! |
| 48. | ఆ ఘోర కుహూరంబడిన: పైకి వచ్చు దారే లేదని గుబులున్ పడి, నీ దిగులున్ తీర్చ, నీకై కరము దాల్చి నీ మార్గమున్ సుమగం జేసేటి సద్గురువునై భవజలధి తారకుండనై, నీ జీవిత నౌకకున్ చుక్కాని జూపేటి సాయి రక్షకుడనై నీ పక్కన నిల్చితి...! |
| 49. | నిపుడైనన్ శరణాగతుండవైన, నీ విటుల రమ్మని నే నక్కున జేర్చుకోనే! నేల నగ్గగ్గ లాడెదవు..నీ జ్ఞానము నంతరించె ఏనాడో నని నొప్పు కొనంగ లేని, అజ్ఞానివేనా సుజ్ఞాన మతిగ జేతు, నా సరసన జేరినన్...! |
| 50. | నా సచ్చరితల్ పాడినన్ సుమనో సుమ మనోహర పరిమళంబు సుధాపయోక్తి, పీయూష పానంబుల్ చేయింతు తనివి తీరంగన్...! |
| 51. | తరుణ మిదే తరలి రా! మరలి పోలేని పోరాని సుమనోజ మలయ మంద మారుతమై భక్తి భావంబులన్ స్నానింప జేతు నీ తపనల్ తీర! తరలి రండు తరియించన్ ద్వారక లేదా బోధించన్ సాయినాథుండుండగా |
| 52. | లోపముల్ లేకున్న నీవు లోకేశు అంశగాదే నరుడవని ఎంచి నేనాడున్ నిన్ అలుసుగ నేను చూడలేదు...! |
| 53. | నీ నహంకారమున్ విడిచినన్ నారాయణాంశ సంభూతుడవే గాక సాక్షాత్ ఆది నారాయణుండవే |

| | |
|---|---|
| | నీ చిల్లర బుద్ధులు వీడిక చెల్లని చిల్లికాని పగిన్ నీ జీవితంబున్ నీవే నలుసుగా చేసుకొని<br>ఏల నా కంటికి నలుసుగా నిలిచెదవు నిన్నేనాడున్ పరుడుగా చూడ లేదే? |
| 54. | పరి, పరి విధముల చెప్పితి, జీవితమున్ పరమార్థంబున్ తరించ పరమాన్నమై నీ ముందున్ నిలిచి వినతిన్<br>చేసితిన్ కదా! అన్నా! అన్నన్నా! చిన్నన్నా నాకన్న నువు చాలా చిన్నన్న...! |
| 55. | జీవిత సత్యంబుల్ చెప్పితి కాని నీ చెవుల్ మెలివేయ నా చేతులున్ నొచ్చునే కాని,<br>పనిమాలి నీ పనికిమాలిన బ్రతుకులకున్ పరమార్థము చూప నా కేటికిన్...! |
| 56. | కృద్ధుండనై నే నలిగినన్, వ్యర్థుండవై నీ జీవితపు భాండము ఎచ్చిన, నిచ్చిన కుండై పలుగునని<br>నీ గడ్డము పట్టి బ్రతిమాలి నీ కడ్డమై నిలిచి చెప్ప, అన్నా నీకు అన్యుండ నైతినా...! |
| 57. | నాలోచింపన్ నీవు విజ్ఞాన వీధిలో సుజ్ఞాన జ్యోతివై, నవ తారకవై నను మించన్<br>హసింతునే గాని నీ విపరీతపు పోకడలన్ జూచి భోరున ఏడ్వక నవ్వేద నే పగిదిన్...! |
| 58. | నారాయణుండ వంచున్ నే నున్నానని పోక నీ పోక మరి వింత పోకడల్..<br>సృష్టి, స్థితి, లయ కారకుడ, నను మించి నీవే నా స్థితిని పొందుట బ్రహ్మానందమే గాని బెరా!<br>నీ వింత పోకడలన్ గని కోతి చేతికిన్ కొబ్బరి చిప్ప ఒకటి చాలదా!<br>నే నిచ్చిన అధికారంబున్ నంతన్ నీ సొత్తు చేరునే! నౌరా! కబళింతువా నానా లోకముల్ నీవు...! |
| 59. | వరంబు లిచ్చిన.. ఆ భస్మాసురుడున్ పరమేశు నెత్తిన చేతులు పెట్టగన్ నేనాడే ఆపితిన్,<br>ఆనాటి జగన్మోహన రూపిని సాక్షాత్ విష్ణు స్వరూప శక్తిని నన్నరయంగ లేవే...! |
| 60. | నీ కెత్తున సొంతం శక్తి నే నిచ్చిన నాడు భువిన్, దివిన్, ఊరులన్, వాడలన్, ఇంటింటిని, మింటిన్, మంటిన్<br>భస్మము చేసెడి నా భస్మాసురుని వారసులే గదా! భువిన్ బుగ్గిన్ చేతురే! నన్నేల నంతటి చిన్నగ ఎంచుదే? |
| 61. | ఏనాడో చెప్పితి, నేర్చిన నీ రాజకీయ ఎత్తుల్ రాణించవు, రాణించ నీయను పలు రంగులు వేసిన కాని<br>పరిభంగుల నిన్నణుతు, నేమను కొంటివో? |
| 62. | శృంగిన్, భృంగిన్, నటరాజున్, కుక్కిన పేనులా పడి మంచి గతులు గన నీకుంటే నే చెప్పిన విధుల్,<br>వేదంబులై నిన్ను దివ్య పదముల్ చేర్చున్...! |
| 63. | జలధిన్, నదులన్, నూతులన్, చెరువులన్, నదములన్, మురికి గుంటలన్, మీ ఇంటి ముంగిటన్ పారెడి కాల్వలన్<br>ప్రవహించెడి దంతట గంగనే! అది గంగే అందువా? నీ ముందు నిల్చిన మురికి కాల్వ నీటిని ఒక దోసెడు త్రాగగ లేవే? |
| 64. | పరి పరి పాత్రలన్ పట్టి ఉంచిన ఆ పవిత్ర గంగోదకం నీ పాత్రన్ బట్టి పాత్రల బోషించు<br>నీ అపాత్ర ధారణలో గంగన్ పోసినన్ ఒక చుక్క మురికి నీరై భాసించున్...! |
| 65. | పావన గంగైన అది నుండు తావులన్ పట్టి నర్తనల్ చేయ పరికించి చూసినన్...! |
| 66. | ఉదధిలో నీరంతా ఉప్పుగా తోచును నారికేళము లోన నీరు సలిలమై తోచును...బావిలో నీరంతా దప్పు<br>నొకపరి నొక్కొక్క పరిని ఏటిలో నీరంతా ఏ రీతి పోవునో! మురుగు కాల్వల మునుగు నీకేల తెలియు |

| | |
|---|---|
| | నాధున్ అంశ నీకున్నదని విర్ర వీగకు నీ విజ్ఞానంబు వెర్రి తలలనేయ నే నోర్తునా...! |
| 67. | నా సృష్టిన్ హసించ నీవేంతటి వాడవు నీ వింత పోకడల్, గర్వ విచ్ఛేదనల్, గర్వోన్నతిన్ సేయించ<br>నీవెంతటి వాడవు? నా సృష్టిన్ నిల్ప, నా కంతటి ధీరతన్ నీకే నాడు కల్గెరా? |
| 68. | మదగజము చెంత చిట్టెలుకవై నిల్చిన నీ బ్రతుకు ఛిన్నాభిన్నము చేయుటెంత నీ నిద్దరి ఫలంబులన్<br>పోషింపమే నీ వీరత్వమేమో! జగత్ కుటుంబము నడిపించు నా ముందర నీ జీవిత మేపాటిదో!<br>మీ పగిది నే నాలోచించినన్ నీవుందువే ఈపాటికిన్...! |
| 69. | అన్నన్నా? నిను గన మీ అమ్మ కన్న తీపి ఆలోచించక, నీ పగిది చేసినన్ నీ పిండము ముక్కలై రాక<br>ఏనాడో ముగించెడి ఉండెడి వాడనే...! |
| 70. | అమ్మలకు అమ్మ పెద్దమ్మల పెద్దగా లోకాల మాతగా, కడుపు తీపినన్ నే చెప్పిన రీతులు వినక ముప్పులు<br>తెచ్చిన నిన్ను చేసెద భస్మాసురున్ పగిదిన్ బుగ్గెడు బూడిదగన్...! |
| 71. | కాలము వచ్చి, చచ్చెడి వాడికిన్ నీ కడివెడు విజ్ఞానం కరగబోసిన.. ఒక ప్రాణిన్ నిల్పగ లేవే?<br>ఏటిరా ! నీ విజ్ఞానపు వింత పోకడల్...! |
| 72. | సింహము ముందర చిట్టెలుకవై చిటుక్కున చచ్చెదవు అతి తెలివికి పోకు, అవలోకించు<br>ఆది నారాయణుండ శ్రీసాయి శక్తి మాతగా నిన్ను అనతి చేసితి, అన్నన్నా నీలాటి అధముడు<br>ఏనాటికిన్ లోకాలన్ ముంచు కంటకుడవునే గాని లోకాధీశుడు, లోకపాలకుల్ కాలేరు, కారు, కాబోరు..! |
| 73. | నర్మ గర్వ ఇక నేటికీ, మర్మపు బాట చెప్పెద నొక చివరి మాట! ప్రాణిన్ పోయంగ వాడే<br>ప్రాణమున్ తీయంగ శక్తుడా! ధర్మము నిలిపినవాడే! ధర శిక్షింప నర్హుండా...! |
| 74. | నీ దుష్ట విజ్ఞాన దుశ్చరితల అణుశక్తుల ఆటంబాంబుల నన్నన్న నే నాలోచించుచునే యుంటిని<br>నా కన్నుల్ దెరిచి నాలోచించిన నా పంటికి రారు మీరంతా...! |
| 75. | దుష్టులన్ శిక్షింప, శిష్టులన్ రక్షింప నాటికీ నేటికీ, ఏ నాటికిన్ నిల్చితి ముమ్మూర్తుల ముక్కంటి రూపునై<br>మూడో నేత్రమున్నది ముమ్ముందు భస్మము చేయగలన్...! |
| 76. | ఫాలాక్షునైనన్ పాలించు శరణన్న, గుణమున్న నేను సాయి మాతనై సరి చెప్పి, చూసితి చిల్లి కుండన్ నీరు<br>పోసిన పగిది నా నీతుల్, వినతుల్ వ్యర్థము చేసితివేని మర్దించెద మహిషాసుర మర్దనినై...! |

(4) (06-11; అరవై తొమ్మిదవ రోజు)

| | |
|---|---|
| 77. | కష్ట సుఖంబులన్ కావడి కుండలగన్ చేసి స్థిత ప్రజ్ఞత కలిగి స్మితమున్ విషాదముల్<br>నొక గాటన్ గట్టిన వాడే నిజ జీవిత మందన్ గల శ్రీమంతుడగున్...! |
| 78. | మాసము, మాసమునకు మాటిన్ కొకటి వచ్చున్ అమావాస్య, పూర్ణిమల్ నిది కాల దర్మంబనుచున్ శృతిమతియై<br>చీకటిన్ క్రుంగకన్, సుఖముల పొంగకన్, నొక స్థితి కల్గిన నాడే కాంతువు శ్రీకాంతుని కను లారగన్...! |

| | |
|---|---|
| 79. | కలిగిన దేదో నింతన్ తిని, నీకున్నంతన్ నుంత దానమున్ చేతైనంతన్ చేయుము మతి నంతన్ శ్రీపతి<br>చెంతన్ చేర్చుము నీ గతి కలగదే సద్గతిన్...! |
| 80. | కలిమిన్ లేదనంచు కలతన్ పడుటేల, నీ బ్రతుకే కల్లవున్, కల్లల మధ్య కలల కాంచెడు పగిదిన్...! |
| 81. | జన్మల మధ్య కందోయి నెత్తి జూచెడి లోపునే కాలమున్ కదలి వత్తు నిన్ కబళించగన్ కాల చక్రంబునన్ మీ<br>కాయముల్ కకావికలవుట ఖాయము సుమ్మీ...! |
| 82. | ఉట్టిన్ గట్టిగ పట్టుకు నూగు లాడినన్ కైలాసం జేతి కందెనా? భువికిన్, దివికిన్ మధ్యన్ నేదిన్ నందగలేక,<br>పొందగ లేక బొగలన్ నేల నీ పగిది, నీ పగటి కలలన్ భళ్ళున ముక్కలౌ, కన్నులు దెరుచు నంతలో<br>కాలంబు నాల్కల్ జాచి నీ జన్మ కబళించగన్ మరో సరికొత్త కాయం అవతరించునే...! |
| 83. | శాశ్వత మేది, అశాశ్వత బ్రతుకున్ అది లేదు, ఇది పొందగ లేదని పొర్లి, పొర్లి, పొర్లి నేడ్చినన్<br>పెట్టిన ఫలమే పుట్టంగ వచ్చునే అంటంగ బోదు కాస్త వీసమైన...! |
| 84. | సుఖ దుఃఖముల ప్రాంగక, కృంగక సహజ రీతిన్, సమాంతర దృక్కులన్ ఒరపిన నాడే స్థిత ప్రజ్ఞుడ వవుదు<br>ఆ స్థితి బ్రహ్మా నందుంగాదే? |
| 85. | అందుము నంద నందున్ ఆనంద మూర్తినౌ గోవిందున్ పాదార విందముల పొందున్<br>నీ జీవితముల్ అక్షయమౌ నవరుచుల విందౌ...! |
| 86. | నాదగు పదములు పొందుగ పొందవలె నన్న కోర్కె నీ డెందము నందున ఉండిన చాలు,<br>యతుల్ కానక్కర లేదు, గృహోన్ముఖులుగా గన ఉండంగ వచ్చున్...! |
| 87. | గృహము ముందర వచ్చిన బిక్షకులకున్, బ్రహ్మచారులకున్, అతిథులకున్ అన్నార్తులకున్ కల్గిన పిడికెడు<br>పెట్టుము పట్టుము పరమ పావన పాదముల్ పంచసూన దోషముల్ పరిహరింప అన్నార్తులకు దానము<br>చేసిన చాలు ముముక్షువులన్ సేవలు చేసిన గృహస్థుడవై, పరమాత్మన్ జేరుట ఖాయము సుమ్మీ...! |
| 88. | భువి పుట్టిన మనిషల్లా యతుల్ కాలేరు, నీ మతిన ఉంచుమిది కాషాయాంబరముల్ కట్టి గడ్డముల్<br>పెంచినన్ లోలోన రగిలించు నింద్రియ వాంచలకున్ అడ్డమవునా? |
| 89. | గృహమతివై ధర్మముల్ సలుప మానసికముగా యతుండవై నీ కర్మముల్ కరిగించు కొన్న<br>శ్రీపతిన్ నీ చెంతకు జేరు దిగులేటికిన్? |
| 90. | నీ పగటి వేషంబులకున్, చెనటివైన నినుగని నే ఫక్కున నవ్వకుందునా! నా పక్కకు వచ్చు మార్గమేదో<br>సుమతివై నా పదములు పట్ట పదకైవల్యముల్ నిత్తునే...! |
| 91. | కంచర గాడిదల్ పట్టి గుర్రపు జీనులన్ తొడగ చాకలి బండకున్ చేర్చునే గాని పంచకళ్యాణియై పరమ<br>పదమున్ జేర్చునా? ఛటాలున తన్ను నీ పళ్ళూడన్ పది ముక్కలౌ నిను గాంచి నే ఫక్కున నవ్వకుందునా..! |
| 92. | పిల్లల ఆటలంచు నే నొల్లక నుంటి ఇన్నాళ్లు గాడిదకు నద్ద గాడిదవై నీ కెన్నేళ్లు వచ్చినన్ గల్గునే<br>జ్ఞానోదయము — మసుల్ పూసిన మారేడు కాయనన్ మాధవుని చెంత చెల్లునే...! |

| | |
|---|---|
| 93. | కట్టిపెట్టు కపటపు వేష ధారణముల్ నిష్కపటంబైన నీ మానసమునందు నిలుపుదు వేని<br>సంపన్నులని గానక ఆపన్నులన్ వెదకి ఆదరింతువే! దిగంబరుడనైన నేమి? నే గాతు దత్త దిగంబరుడనై...! |
| 94. | విభూతి పూతల్ పూసినన్ విష్ణున్ చేరంగల అనుభూతి వచ్చునే? రుద్రాక్షల్ ధరించగనే నా కైలాసమున్<br>పరమ శివుడు నిన్ మెచ్చునే...! |
| 95. | కట్టినన్, జింక చర్మంబుల్ లోభ, కామ, మద, మాత్సర్యముల్ తురంగములై పరుగిడన్ మానసమున్<br>పట్టంగ నేర్తువే? నా కనులన్ ముందరే వేషంబులు వేసి పగటి వేషగాళ్ల పగిదిన్...! |
| 96. | పది ముక్కల్ వేదాంగముల్ చిలకం పగిది నోటం బట్టి పరమ గురువులై పది మందిన్  సెడగొట్టేటి<br>నీ లోకంబునన్, గురువుల మనుచు సుద్దుల్ చెప్పగన్, మిగులురే శిష్యుల్, జగమంతన్ కాన,<br>పగటి వేషగాళ్ళు నేటి "సద్గురువుల్" నాటి గురుండనైన నను మరచి నాకే ఉపదేశముల్ నిత్తురేమో...! |
| 97. | మీ మోసపు బ్రతుకులన్ నో కంటన్ కని పెట్టుతునే, నే ప్రతి క్షణముంటి తన్నుల్ తినగలర్ నా సేతన్<br>చిక్కంగ యుందురే నక్కేనాడైన నాగలోకమున్ సేర నేర్తునే? |
| 98. | పగటి వేషంబుల్ వేసినంతన్ గురువులై, సద్గురువున్ నాకే ఆదేశములివ్వ అగ్గవుదురు అగ్గగ్గ లాడినన్<br>ఆపై మీ తద్దినముల్ పెట్టంగన్ మిగులురే, మీ మోసపు కాయంబుల్ కన్పించవు, కనువిప్పున్, బ్రతుకు<br>గానక నేర్తువే...! |
| 99. | నీ జగన్నాటక రంగంబునన్ మిము నటులన్ జేసి మీ, మీ రంగుల్ గుణముల భవభంగుల వేషము<br>వేయించితి ఇది చాలక అవగుణంబుల నీవేసిన పగటి వేషంబులన్ మెచ్చి, నే నిత్తునే కైలాసం...! |
| 100. | పాల, నీలన్ కలప పలచనౌ పగటి వేషాలు వేసి పతితుడవైతి పట్టంగ లేరంచు నీ పగటి వేషాలు<br>విర్ర వీగకుమీ నీ నటనలకు నే జగన్నాటక సూత్రధారినే...! |
| 101. | శుద్ధమౌ పాత్రన్ ముద్దర సుద్దిగా మురిపాలను పాలన్ నింపితి మీ పాత్రల్ పరిశుద్ధము గాగ<br>పరమాత్మన్ జేరురీ నిదే తుది అంకం...! |

(5) (07-11; డెబ్బైవ రోజు)

| | |
|---|---|
| 102. | ఇప్పని బ్రతుకులకున్ తప్పించు కొనగ యోగము లేదే ..తప్పదు కర్మముల, ధర్మముల తనువున్<br>తిప్పల్ పెట్టినన్ తప్పుడు పనులేమి చేసి మరి తప్పని కర్మంబుల్ గాక కోరి తెచ్చుకొన్న నీ కోర్కెల్<br>కాలసర్పంబులై కాటున్ వేయగన్ కాలంగతి నందెదవు మరి కొంత కర్మ సంచితం కట్టి గుడపగ మరిపోదు<br>మరి కొన్ని నీచ యోనులన్ పుట్టుక నిత్తుటకై యోచన సేయుము!  నీ పాకుడు బండయౌ నీ పాపపు<br>బ్రతుకు నెక్కి ధర్మములన్ తొక్కి పాతాళమునన్ అడుగంటగన్ అడుగున్, అడుగున్ ఒక అడుగున్ వేసి<br>జర్రున జారుదువు పది అడుగులు, పాతాళమునన్...! |

| | |
|---|---|
| 103. | ఏనాటి కొత్తువు ఈ పగిదిన్? కల్పాంతరంబుల హరియించి తరించగ హరిన్ అడుగులు జేరి లయించుట నా కలగా మిగల్చకు, నీ కాలున్ కదప నా కర మందించుదు మద-మాత్సర్యముల్, మోహ-లోభముల్ నీ కాలు కిందన్ తొక్కి జ్ఞాన యోచనముల్ విప్పి జాడు కదలింతు నా పద సన్నిధికిన్...! |
| 104. | ముద్దుల తనయా!ఈ నిద్దుర పొద్దుల బ్రతుకున్ బలి సేయకు తిండికి పుట్టితివి కాదు, నది సేయును జంతు జాలమున్.. మంచిన్, చెడున్ లెంచంగ మరువంబు కొమ్మనై కోరిన బ్రతుకుదువు గాదే! యోచించినన్ మేధ ఉన్నది...! |
| 105. | మాధవున్ జేరు దారిన్ కను మంచి గంధమై హరింతు లయింతు హద్దుల్లేని జీవితాలకున్ మొద్దుల వలె నిల్చిన భగవంతుని పద్దున అనామక జీవియై నిలుచుదువే గాని నాయనా! నిను చేరెద ననుచు నోరారన్ నీ సుద్దుల్ విన పొంకముగా నాదగు అంకమున్ జేర్చుకోనా, యొక అరఘుడియైనన్...! |
| 106. | సమతన్ గాంచుము సఖ్యతన్ బ్రతుకున్ నిల్పుము నీదగు గాఢపు మమతల్ కుల, మతాంతర కుహరంబునన్ నెత్తుము, నీ గాఢపు మమతల్ ఆ భగవంతుని పద సన్నిధానముపై పంచినన్ నీ పంచేంద్రియముల్ జయించు పంచ భూతములన్ కల్వక ము న్నె భగవంతుని భక్తిన్ బిల్వ ఇది భవ తారకం కాదే...! |
| 107. | నాదగు ద్వారక చేరుము చతర్విధ పురుషార్థములన్ ఈ పురుషోత్తమున్ జేర్చ, నాలుగు ద్వారముల్ తెరిచి నీకై నిరీక్షనల్ చేసెద నిల్పుము మదిన్...! |
| 108. | భక్తుడవంచు నీదగు భావనల్ నీవు చేయు ప్రార్థనల్, నీ ప్రారబ్దముల్ కరగం జేసి నొక గాటన్ గట్టెద హిందూ, ముస్లిం కుల, మత, వర్ణ బేధము లెంచన్...! |
| 109. | వర్ణంబు లేని వాడిని వర్ణం బేమి జాతునో? గుణ రహితుడ నైనన్ నీ గుణమున్ గుణింతు నారా...! |
| 110. | గణించన్ నీ కగునా నాదగు లీలల్ మతమున్ కాదు మానవత్వమున కిత్తు ప్రాధాన్యమున్...! |
| 111. | సమతన్, సద్గుణములన్ నింపుదు మీ మీ పాత్రల సక్రమ నిర్వహణ జేతురేని సంతసమున్ మీకీత్తు, దత్తున్ పొత్తున్ తరించన్ నీ ధర్మ గుణంబుల్ సద్గురువునై నీకిత్తు నాదు సలాములన్...! |
| 112. | 'రామన్న' అనుచు నోరార పిలచిన జెదు అయోధ్య రాముని అవతారంబున్ 'అల్లా, బిస్మిల్లా' నని ప్రార్థించన్ అల్లానై ఇలన్ దాటింతు కోరినన్...! |
| 113. | కోరినన్ ఇంద్ర పదవి నిప్పింతున్ గాదే శ్రీరంగ నాథుండనైన నాకే రంగంబైన నీ పగిది రంగుల్ పూసుకొని నటించన్, నాలుగు వర్ణముల నొక పగిది జాతున్ నా హృదయ రంగ మందు నిలచిన నాడే...! |
| 114. | కుత్తుకలు కోయ రుధిర స్నానాలు సేయ మీ నరులకు జెల్లెనే! నాదగు కరుణామృత ధారల గ్రోలాగ సుస్నాతులై నిల్వగ నీ యోచనకైన వచ్చునే...! |
| 115. | యాచించన్ కొత్త గాదు గదా! నను అర్థించినన్ అర్థము చెప్పనా! అది మధ్యాంత రహితుడైన నే అనామకుడనే! రంగున్, రూపున్, గుణమున్ లయించి నిర్వికారుండనై ఈ నిరామయ జగత్తునన్ నిశ్చల తత్వంబునన్...! |

| | |
|---|---|
| 116. | నిల్చితిని గాదే! నాకేటి, మీబోటి పాడు బ్రతుకులన్, సరిదిద్దన్, నా సరిగాండ్లంచు యోచన చేసినన్ సరిగారు, నా సరిగారు నా నెత్తిన రుద్ద నేర్చితిరి మీ క్షుద్రపు ఆలోచనల్...! |
| 117. | నే అనంత శక్తిని, అవలోకించు ఓ మారు మీమీ ఇంగితార్థముల్, మీ ఇచ్చల్, రచ్చల్ మీ అవగుణముల్ ఆరోపించకుడి నాపై కుక్కిన పేనులై పడి యుండగ బోరే...! |
| 118. | మీరే రూపైన, కాలమైన, మతమైన నాకేటి శిరంబుపై జేరి చిటుక్కున కుట్టి రక్తము పీల్చుట మీ నానా జాతుల్ చేయు పని యొకటి గాదే నా దృష్టికిన్...! |
| 119. | కుక్కుదున్ పేను వలె చెప్పున్ కొట్టంగ వచ్చు నీ చెడు నడతలన్ చెప్పింది చెప్పక, చెప్పినది చెప్పి తరముల నుండి ఈ తరణిన్ చెప్పి, చెప్పి, నిలచితి నీ పగిదిన్ చేసిన నా పంటికి వత్తురే...! |
| 120. | ఈనాడు నా కంటి ముందట నీ కపటపు వేషముల్ వేయ సాహసింతురే! ముక్కంటిన్, నా మూడో నేత్రము తెరచిన చేతున్ భూమిన్ ఏనాడో స్మశాన వాటికన్...! |
| 121. | కానిన్ అవగుణ ఖని, నా ముద్దుల గని! శుద్ధ మొద్దుల నిద్రావతారా! నీ నిద్రావతారంబునైనన్ భరింతు గాని కుల మతంబనుచు తడి గుడ్డన్ కుత్తుకల్ గోయింప సహించ నేర్తునే? |
| 122. | చెప్పుం కొట్టంగ వచ్చు, కుత్తుకన్ నొక్కంగ వచ్చు, నెత్తుటి ధారలు గ్రోల వచ్చు నే విశ్వాధికారిన్...! |
| 123. | నా చేతకు, నా రాతకు చెప్పుకో పని లేదెవరికిన్ విశ్వంబు రచించిన విశ్వ విభుండ విధాత, నీ రాతల్, విశ్వ గీతల్ రాసితిన్ నేనే...! |
| 124. | నాదగు అంశ శతాంశము, నీ దరిన నున్న కారణంబునే నింతల్ జేసిన సహించితి సాయి మాతనై అక్కారణంబునన్ ఇంత వరకు నాదగు దరహాస చంద్రికల్ నాలుగు మతంబుల, నానా రూపుండ, ఏ పేరునన్ పిల్చినన్ నెత్తిన అవతారంబులే సహించనిక, ఓర్పు వహించ, నా బుజ్జగింపునకు లొంగని బుజ్జాయివి గాదు...! |
| 125. | గిచ్చినన్ ఏడ్తు వనుచు ముద్దుగన్ ముదమున పోసితి వేదాంగ వేదముల్, పంచాయత ధర్మముల్, ధర్మ పరిపాలనముల్ నీ కెగ్గు చేసె, నీ ఎగ్గుల్ వగ్గుల్ బుగ్గిన్ చేసి, నిదే రుద్రుండనై, ఫాల నేత్రము తెరవ కపాలినై నా ప్రళయ నృత్యము జూడగ మీ రూపము లుండునే...! |
| 126. | చచ్చిన వాడనైన మిము ఓ గాటన్ గట్టి నా కరాళ నృత్యముల్ కసిన్ మసిన్ జేతు మృత్యువున్ సమతన్ ఆ నాడైనా చేర్చుదు ప్రళయాగ్ని రుద్రుండనై...! |
| 127. | భద్రము లేని మీ బ్రతుకుల వీరభద్రుండనై నొక్కుదు, వీర తాండవముల్ చేసి ప్రేమన్ బిల్వ, నే రామభద్రుండన్ గాదే, మిగలక నేర్పితిరే నాదగు భగవదాంశ...! |
| 128. | మమతల్ మంటన్ గల్పితి మీ దగు సమతన్ నిల్పుటకే సుమా! |
| 129. | చెప్పెద మరొక్క మారు భగవత్సంభూతుల్, భక్తుల్, ముక్తుల్, ముముక్షువుల్, యతుల్ సంపూర్ణులైన నాదగు రూపంబులై మీరు భాసిల్లిన నాడే! ఈ భవము శుభము నందగ నలరించున్...! |

(6) (08-11; డెబ్బైఒకటవ రోజు)

| | |
|---|---|
| 130. | కలి కాలంబు - బహు కర్కశంబు కంటికి కలికం పెట్టి వెతికిన కానరు భక్తులున్<br>కలిగిన కలియో గంజో త్రాగి కమలా కాంతున్ సేవలన్ చేయగ ఎందరుందురో? |
| 131. | పరమేశ్వరుని పాదారవిందముల చెంతన్ నీ జీవిత కుసుమముల్ అందున్ ధన్యతన్ గోవిందున్ పొందున్ గన మీ జీవితమే భక్తి పారవశ్యతల్ పారిజాత మవుదువు గాదే...! |
| 132. | రూపము లేని వాడ - నిర్గుణుండ నీ మనమునన్ నన్ నిల్పంగ లేవేని ఆరాధించు ఏ రూపున్ పేరున్, సాకార రూపమున్ కష్టత గాదది నిష్టత కల్గిన రూపున్ నిల్పగ భక్తిన్ పండి పండితుడునౌ నిరకార బ్రహ్మన్ మనసున నిల్పుట సాధ్యమా...! |
| 133. | ముక్కోటి దేవతల్ లేరే! ముదమున దోచు రూపున్ భక్తిన్ నిల్పి, ముక్త కంఠమున కోరిన నీముంగిట కొత్తు! |
| 134. | నా భజనల్, పాటల్, పురాణముల్ పుక్కిట పెట్టగ లేవేని, ఏ రీతిన్, ఏ దోవలన్<br>నారాయణుం నానా నామంబులన్ నాల్కన్ నిలపంగ అసాధ్యమేమి? |
| 135. | నిష్కాముడవై కర్మ ఫలముల్ ఆ కమలాకాంతున్ కార్య కారణున్ చేసి<br>నర్పింతువేని ధర్మ ఫలముల్ నందం గలవు కర్మ త్యాగివై కను ఆ కమలా సంభవున్...! |
| 136. | భగవంతుని గానముల్, గీతామృత పానముల్, భక్త గాధామృత గాధల్, శ్రవణము జేసి తరింప భావంబున్న దేని అడుగుము ఆది మధ్యాంత రహితున్ అడుగడుగున్ అడుగ నీ అండయై<br>తన అడుగుల జేర్చునే...! |
| 137. | నిరకార మూర్తిన్ నిల్పగ నీ మానసమునన్ అసాధ్యమేని సాకార రూపంబునన్ ఆరాధించినన్<br>సాక్షాత్కార మిత్తు - భక్తిన్ ఏ భావం బడసితివేని ఆ భావమున నే నరసెదన్...! |
| 138. | మీ మధ్యన్ తిరుగాడి మీ నెచ్చెలుడనై మీ ఇచ్చల ముచ్చట్లు నడుప.. ఆ శిరిడీన్ ఆ చావడిన ముచ్చట్లన్, దొరికిన ముద్దలన్ పంచుక తింటు నాదగు పంచ రత్నమున పంచాంగ వేదముల్ ఆనాడే పంచుతూ పది మంది మధ్య తిరుగాడిన నన్ పరమేశుడంటు గుర్తించితిరే? |
| 139. | ఆకారము లేని దేవుడిని మీరేమి అర్చింతురు మీ అడుగుల మడుగుల నొత్త సాయి పరమేశ్వరుండనై — మీరడిగిన కాదన కిచ్చితి కోర్కెలన్ నన్ కానంగ నేర్చితిరే! ఆ కనుల సంభవునిగన్...! |
| 140. | సాయినాథుని వాంఛించిరి మీ వాంఛలు తీరుటకే మదిన్ ఏనాడైనన్ నా తుది పలుకుల్ స్వర్ణ లిఖితంబుల్ సేయగ ఏ భక్తుడు ఇచ్ఛగించెనో? చెపుమా, నీ గుండెపై చేయిన్ వేసి<br>నా గుండెల్ చీల్చి చూసినన్ భక్తుల గుండెల్ కాన్పించునే...! |
| 141. | ఆకారమున నున్న నన్నే గుర్తించ లేరు నిరాకార బ్రహ్మను మీరేమి అర్చింతురు...! |

| | |
|---|---|
| 142. | నిశ్చల ఆకాశంబు పగిది స్వచ్ఛతన్ భాసించు నాకు రంగుల్ రూప గుణముల్ వర్తించునే...! |
| 143. | ఏ భంగుల్ కొలుతువట నంచు ఏ మదిన్, ఏ రూపున్ నిల్పుదవంచు<br>సాకార రూపుండనై నిలిచితిన్! నిక్కారణంబునే ఏ ఆకారంబున్ లేని నేను సాకారుండనైతి...! |
| 144. | తత్త్వజ్ఞానుల కెల్లన్ నా తత్త్వము అరయ బహు తత్త్వవేత్తలా! పరబ్రహ్మన్ జేరును పరతత్త్వ వేదియై<br>పర 'అపర' శక్తులున్ నా యందు గన నేర్చిన వాడే జ్ఞాన యోగిగాడే...! |
| 145. | కనుకన్ నీ తత్త్వముల్ నిలప నీ తత్త్వమునకున్ సరిపడదంచు 'పర' 'అపర' పరాపర రూపులన్ ఈ<br>పరమేశ్వరుడెత్తి! పరమేశ తత్త్వమెరిగితే...! |
| 146. | నీ పరిపాలన దక్షతకై పలు తావులన్ బహు పరిగాణాల్, జిల్లా, తాలూకాలన్<br>ఏయే పేరుల ఎటు విభజించితివో! నా విభవంబుల్ దెలుప వివిధ రూపముల్, వివిధ నామములన్...! |
| 147. | వివిధ తావులన్, పంచ వేదములన్, ధర్మ త్యాగ ఫలముల్, కర్మ ఫలాపేక్ష రహితులై సేయంగన్ తేలిక<br>మార్గముల్ తెలుపుటకై నే అవతరించితిన్, నిరాకారుండ నిజమున్ కంటే ఆకారమున్ ఉంటే వింటే...! |
| 148. | గుడులన్, బడుల, సర్వవిద్యలన్, వేద, గోబ్రాహ్మణ, పండితులంచు ధర్మముల్ వ్యాపించు ధర్మ స్థలులన్,<br>వేద చర్చలన్, పుణ్య స్థలములన్, నాదగు గుణముల్ పుష్పించెన్ పుడమిన్...! |
| 149. | ప్రతి అడుగున్ నే అంతర్లీనుండనై ఉన్నా! చిన్నా! నే నున్నానని గను మూఢమతివైన నీ వేడన్ ముసిరిన<br>చీకట్ల తెరల్ చీల్చక రాగ, నాదగు అపూర్వ తేజముల్ గనగన్ నీ జీవిత గంటల్ గడిచి<br>గతించుదువేమోనని క్షణముల్ విలువన్ తెలుపు నీ వర్ల్చించిన నే కలిన శిలలనైనన్....<br>నీవారాధించిన రూపునన్ ప్రత్యక్షమై ఫలముల నిత్తున్...! |
| 150. | బ్రహ్మ తత్త్వ వేదులకైనన్ పండిన మహా మహా పండితుల కైనన్ బ్రహ్మము నంద బహు కష్ట ఫలమంచున్ నీ<br>పగిదిన్ సద్గురుండనై — సాకార రూపుండనై ఆ శిరిడీన్ చేరితి — నీ సాయినాథుండనై...! |
| 151. | నాతో గడిపిన క్షణముల్ — మీ కమూల్యముల్ అమృత ఘడియల్ — గుర్తించని పామరలై శరీరమున్నన్<br>అచేతనా పరులై అర్థము లేని ఆలోచనల్ వ్యర్థపు ఘడియల్ బొరా! గతించిన ఘడియ లొచ్చునే...! |
| 152. | గడి గడి నున్ మీ మది గడియం తీసి మాయపు తెరలన్ నుగ్గొడగ చేయుడీ<br>బ్రహ్మ జ్ఞానముల్ మేరు పర్వతంబు పగిన్ గుట్టల్ గుట్టల్ తత్త్వనిధుల్ తట్టల తవ్వు కెళ్ళుడీ...! |
| 153. | నా తలపున్, నా పిలుపున్ దేనినైనా ఆర్థించిన నానావళి ప్రభుదుల్, కీర్తి ప్రవర్తుల సద్గతుల్<br>కంటిని, నేడే కొద్ది మందిలో సశిష్యులైనన్ అడిగితిరే బ్రహ్మతత్త్వమున్...! |
| 154. | నేనెక్కడి వాడనంచు మాతా పితరుల్ ఎవరటంచు వ్యర్థపు అన్వేషణల్, మీ ప్రొద్దుల్ పుచ్చితిరి<br>జగములకున్ మాతకు మాతనౌ, ఆ విధాత తాతకు నా జన్మన్ పట్టంగ నేర్తురే?<br>పుట్టం గతులు లేని నా పుట్టుక నీకు అందునే...! |
| 155. | నే నందరి వాడ - అతి ఆత్మీయుడ అందరికిన్ అందరిగ గలవాడ మీ బ్రతుకులన్ నా కర్పించినన్ |

| | |
|---|---|
| | కర్మ ఫలత్యాగముల్ మీ కంటగనీక మోక్ష ప్రాప్తుల్ సద్గతుల్ నివ్వ నొత్తు సాయిమాతనై...! |
| 156. | నా కందరూ సమానులే! సమతన్, మమతన్ పంచితి మిమ్ము ముదమారన్, ముముక్షువులు చేయ<br>జ్ఞాన ముద్దల్ తినపెట్టితి నొక్కడు, ఒక్కడైనన్, నా జ్ఞానపు బ్రహ్మ విధ పదార్థంబుల్<br>అరగించ గల సమర్దుల్ లేరైరే...! |
| 157. | నీ అసమర్థ బ్రతుకులన్ గని క్రుంగుచు నుంటి - కృంగిన<br>మీ జీవిత రథముల్ ఏ సాయి శీలైనన్ అడ్డం పెట్టిన అది పైకి లేచునా? |
| 158. | నీ కర్మ ఫలముల్ తీరగ లేవో! మీ ప్రారబ్ద పాశంబుల తొలగింపన్ నే జేసిన ప్రార్థనల్ అల్లా, ఇల్లా, రాము,<br>రహీమనుచున్ ఏసున్, ఈశున్, ఈసుం లేక మీ కనుగవల్ రెండుగ దలచి సమతన్ పెంచి ప్రార్థించితిన్..! |
| 159. | కులము లంచు కుళ్ళిన, మీ జీవిత ఫలములన్, మొదలంట తెగ నరికినన్ మత మౌఢ్య పీడల,<br>చీడల పీడించెడి మీ మానవ తత్వములకున్ — ఏ తత్వము నే నిచ్చిన పవిత్రుల సేయం బోయి —<br>మీ పాపపు ఆలోచనల వికృత తత్వమున్ రుద్దెదరు మీ కర్మల్ జన్మల్ ఏ రీతి తీరునో...! |
| 160. | నాదగు కులమున్, మతమున్, తండ్రిన్, తాతన్ నీ కేటికి?<br>ఏ నాడో నట్టేటన్ మునుగు నీ నర జన్మలకున్ అరయంగ లేవు: అర క్షణమున వచ్చు గతుల్...! |
| 161. | అజ్ఞానివై మీ విజ్ఞానముల్ పెంపొందగ నే సేయ వచ్చినన్ అధముండవై నన్నేల పరీక్షించెదవు? పక్షివై, అక్కుంపక్షివై<br>నేలం కూలెడి మీ బ్రతుకుల్ నా బ్రహ్మ తత్వపు గూడులన్ చేర్పించగ జూచిన నా గుణమున్ మీ కంటగ నేర్చునే.! |
| 162. | నిరాకారుండ — నిల్పంగ లేవనుచు సాకార రూపుండ సద్గుణముల్ పంచుచున్<br>మంచిని ఎంచగ — నాదగు పుట్టుకకున్ పుల్లలు పెట్ట ఏడ్చిన, మీ బ్రతుకుల్ పుడకన్ జేరు...! |

(7) (08-11; డెబ్బైరెండవ రోజు)

| | |
|---|---|
| 163. | ఆద్యంతమైన నా అడుగులన్ నమ్మినన్ అనంత భవసాగరంబున్ దాటింతు ఆత్మీయుడనై<br>అందందు వెదక నేల అందుము నీ ఆత్మ నందే నే సాయి పరమాత్మన్...! |
| 164. | లోకులు పలు కాకులు పదే పదే చెప్పుదురు పది దారులన్<br>పడిపోదురేని పరికింతురు పరిహాసమున్ పడుము.. పడిన నేడే శ్రీసాయి పదముల పైన...! |
| 165. | పుడమిన్ పడిన నాటి నుండి పుణ్యపథమున్ చేర్ప నీ పూర్వ పుణ్యంబుననే<br>ఆ సుబుద్ధి పొడవన్ నీదగు చిత్తమునన్ చాంచల్యమున్ నందగ ఇక అందుము నంద గోపాలున్...! |
| 166. | నే ఆనంద మూర్తిని, గోవిందు నామ సుధా రసముల్ గ్రోలుదు వేని, భువినంత సేయుదు బృందావనమున్<br>ఇహమంత విన్పించున్ ఆ మురళీ రవము రూపు రూపమున్ ఆనంద కిశోరు కన రూపంబౌ...! |
| 167. | నెచ్చెలి కాడినంచు మెచ్చిన నీ మనమున్ ముచ్చటింతు ఆ మువ్వ గోపాలునై నా అల్లరి చేష్టల్ ...! |

| | |
|---|---|
| 168. | ఆత్మీయుడవై అర్పింతువేని నీ యోగ క్షేమంబుల్ అరసెద ఎల్ల వేళలన్<br>మధుర భక్తిన్ గోపిక వవుదువేని కానా! నే నా మధురాపతిన్...! |
| 169. | భావింపన్ నీ మది ప్రియ బాంధవుడనే నే అప్రియమున్ పలికితినా ఏనాడైనన్!<br>నరుడవే! నారాయణాంశ అంచున్ ఎంచితి గాని అవురా, వరుడ వైతివే నా పదమొల్లకన్...! |
| 170. | స్తుతి యించిన మతి నెంచెద భజియించిన భగవంతునై నొప్పెద నెనరుంచిన నే దాటించెద భవ<br>భవసాగరంబున్ నీవే పగిదిన ఆత్మన్ దలతువేని ఆ రీతిన్ బ్రోతు...! |
| 171. | నాడు ఆ ద్రౌపది హే భగవంత అనుచు నిండు సభన్ కౌరవుల్ వలువలు వలవన్ తటిల్ల<br>తటిల్లతనై బ్రోవన్ చేతకాకనే ఆలసించితి ననుచున్ తలుతువే అర్థము నన్నడిగిన చెప్పనా...! |
| 172. | భగవంతుడనన్ ఆపై నెక్కడో! ఆకాశమంటన్ ఉంటిననే భావంబు కన నే మింటిన్ నంటి వచ్చుచుంటిన్..! |
| 173. | 'ద్వారకా వాస.. రావా దయగనన్ అబలన్' అనుచున్ ద్రౌపది అలనిండు సభన్ లబ లబ నాడినన్,<br>భావంబెంచి ద్వారక నుంచి తరలి రాగా క్షణముల్ పట్టున్ గదా! 'అన్నా! రావా' అంటూ ఆత్మీయన్ నెంచి<br>"హృదయ వాసా, కృష్ణా, సర్వంతర్యామి" అనగన్ ప్రత్యక్షమైతి పరుగున వచ్చి, అక్షయ మంచు వలువ<br>నిచ్చితి...! |
| 174. | కనుకన్ కన భక్తా గ్రణి నే నానాటి ద్వారకనుండి తరలిన్ వచ్చిన శ్రీ కృష్ణ పరమాత్మనే!<br>శిరిడీన్ నిలిచి, ద్వారక తలచి, దరి కొచ్చినన్ నీ భావంబంట నిను నిత్తు దర్శనమున్, సందర్శనమున్...! |
| 175. | భావము భావింతుము సంభావితున్ చేసెద సదా సంకల్ప మెట్లొనర్చినన్ అట్లే చేతు సదా, భక్తాశ్రితులన్<br>సమస్త కోర్కెల్ తీర్చెద, కల్పవృక్షమునై...! |
| 176. | కల్పవృక్షంబైనన్ కామితముల్ వొనరించె తీర్చు కోర్కెల్: భగవంతుని ఏ రీతిన్ కన ఆ రీతిన్ ఏలుకొందు<br>నిది మీ లోకపు రీతే! లోకులు ఎన్ని చెప్పినన్, లోకువై ఏల దారులన్ పడి పలుకాకివై పొదువే...! |
| 177. | లోక లోకాలకున్, ఆ లోకములకున్, ఆ లోక పై లోకంబులకున్ అక్షయమైన<br>ఆ ఉన్నత లోక మూర్తిన్ నా అక్షులన్ అవలోకింతు, ఆలించి నా పాలన్ పడెదవేని అది పావన మార్గమే...! |
| 178. | రూపము లేని నిరాకార బ్రహ్మంబున్ నిల్పుట నీ మది బహు కష్టతరంబౌ నటంచున్<br>మది మదిన్ ఆకర్షింతు, నీ మది కోరిన రూపమై కోర్కెలు దీర్చు, కామ ధేనువై, కనుకన్ నిల్పు<br>ఈ సాయినాథున్, అని నే అనన్...! |
| 179. | ఎన్నెన్ని రూపులైనన్ ఎన్నెన్ని నామంబు లైనన్ ఎన్నంగ అన్ని శక్తుల్<br>నాదగు శక్తే! ఏ శక్తిన్ నువు నిల్పిన ఆ రూపున్ నీకు తలతు, భక్తి ఒకటుంటే...! |
| 180. | బ్రహ్మము, బ్రహ్మమంచు.. బ్రహ్మము నిరకార రూపమంచున్.. బ్రహ్మాండమంతా గాలించన్ దొరుకునే<br>బ్రహ్మమున్, బ్రహ్మాండమున్... బ్రహ్మ రూపము నెంచన్ బ్రహ్మే నిలుచున్...! |
| 181. | ఇది సులభ తరంబే! రూపమున్ నిల్పిన ఆ విధాతన్ చేరుట నీ విధికి ఎదురీతవు, |

| | |
|---|---|
| | విధి చేతి కీలు బొమ్మల్ విధాత నెవరో తెలియక మదిన్ పెట్టగ లేని ఎదురీత లేటికిన్...! |
| 182. | అంతా బ్రహ్మమని తలపక అది నీ మనసున్ నిలపక అంతంతా వెదికి<br>ఆ అలుపున్ పొందక బ్రహ్మయే నీవని తలయగ, అందే రూపెత్తద నీ అంతరాత్మ నందే...! |
| 183. | కనుకన్ — కర్మ యోగముల్ చేయుటే సులువు కన నీ తత్త్వంబునకున్<br>ధర్మము నిలుపుటే దగ్గరి దారి భగవదనుగ్రహం పొందుటకున్...! |
| 184. | నిర్గుణున్, నిరామయ బ్రహ్మన్ చేరుటకై అభ్యాసముల్ బహు కష్టతరముల్<br>కనుకన్ కను కను, నీ కర్మల్ నీవుంచేసి కర్మత్యాగి వవుదు వేని...! |
| 185. | కర్మల ఫలంబు కర్తన్ నే నవుదున్ నిరాకార మయున్ నీవేల మనసున్ నిలపగ అల్లాడ నేల!<br>కష్టతరమైన అభ్యాసముల్ నీకేడ తత్వ గ్రహణంబున అందగన్ లేని అల్పుండవే!<br>జ్ఞానమున జ్ఞాన మార్గముల్ అందగ శ్రేష్టమే...! |
| 186. | జ్ఞానమున్ అందగ లేవేని నీ జ్ఞాన మందు దాకన్ ఆనంద నందున్ మనమున ధ్యానించుము<br>ధ్యానానంద మూర్తినై, పరధ్యానముల్ బోనాడ పరమ శాంతి పదముల్ జేర్తున్...! |
| 187. | పరి పూర్ణుడవైతి వేని, జగముల జనించు జీవులెల్లరున్ పరులంగారు, ద్వేషభావంబు వీడెదవేని, అద్వైతమూర్తివై అలరారెదవు ఆపై ఆది మధ్యాంత రహితున్ అందగన్...! |
| 188. | సకల జీవుల్, సమస్త జగముల్ సరసిజ నాభుని సరసంబైన రచనలే<br>సదా సద్భిరేఖా గుణమతివైతివని సర్వయతి మతుల కన్నా భక్తి మతుడనై భాసింతువే...! |
| 189. | సదా సద్గుణముల్ సమతన్, మమతన్ క్షమా గుణముల్ అపరాదులైనన్ అభయం బిచ్చి క్షమించు<br>యతిమతుడవైతివేని, యతి మతము గాక మమతా మూర్తి వవుదువే...! |
| 190. | వేదంబుల్ నీకున్ వంటం బట్టవు పంచాంగముల్, పంచ వేదములన్ మనసున నిల్పవు<br>ఇంద్రియములన్ అరికట్టం అసమర్ధుడవు! శరీరమున్ నీ వశమందైనన్ నిల్ప, అశక్తి మతుడవు...! |
| 191. | నాయందైనన్ ధృఢ నిశ్చయ మతుడవై నీ మనోబుద్ధులన్, నా కర్పించిన నాడే<br>ఆ భక్తిన్ సులభ మార్గముల్ జేరుదురు సద్గతుల్ నీ మానస సరసిజ మందున నిలుపు మన్మోహనున్...! |
| 192. | నాదగు తలపులు సదా తలతు వేని — నీ తలపుల తలుపు తట్టి, నీ మదిన్ మెట్టి<br>తనువున్, తలపున్ తరించ తలపు తలపున్ తలపు తరించగన్...! |
| 193. | చిన్మయ మూర్తిని, నీ చిన్న నాటి సఖుని, అల శ్రీ కృష్ణునే<br>ముచ్చటకన్ ముందర కొచ్చిన మీ ముప్పులు బాపి మెప్పున మిము జేర్తు పరంధామమున్...! |
| 194. | రారే! భాగ్యశాలులారా! మీ రాకన్ గోరి తరించనుంటి అని తన్మయమూర్తి నవుచు పల్కిన ముద్దు కృష్ణుడనే! ఈ నాడున్ రండి, రా రండంచున్ భక్తుల కాల్మన్ నొక్కితి, నొప్పులుపోవ సాయినాథుండనై..! |
| 195. | కూరిమిని వొప్పులు చెప్పిన మెప్పున ఎవరింటిరయ్యా! |

| | |
|---|---|
| | మమతన్.. మాత మంచికై కూరి, కూరి కూడున్ ముద్దల్ పెట్ట మింగన్ అడ్డం బడెనా....! |
| 196. | ముద్దుల వద్దను, మొద్దు మానవ తనయా ముదిమిన్ చేయు గారాబంబు గని ఎద్దనక, మొద్దనక ఎత్తి నెత్తిన పెట్టు కొందునా! తనువున్ వీడు నందాక, తనయుండ వనుచున్ తరిమి తరిమి మీ తప్పులు దిద్ది, తరించు మార్గముల్ చెప్పితి, చెప్పన్ విసిగితి, తనువున్ ధరణిన్ వాల్చితిన్...! |
| 197. | మరణించినన్, మమతలకు అడ్డుకట్ట వచ్చెనా మరణంబన్నది నా కసలు వున్న దంచున్ మహిషివై నీవు తెలిచెద వేమో!తరచి చూచినన్, నీ తప్పుడు పనులకున్ నా తనువున్ ధర కొంచితి గాని తనువంచున్ తలపే లేని నా కొక తనువున్ కల్పించుట మీకు కన్పించిన నే కల్పించిన మాయ సుమ్మా...! |
| 198. | మనసుంచిన మరణాంతరమైన భక్తులన్ కాచెడి బాధ్యత ఇంతకింతై మరింతై, మరణాంతరమై పెరిగెన్ ఆ లోకంబునన్ నిలచి మమతలు పంచుట నాకు కష్టమా...! |
| 199. | నీ మనోవనంబునన్ మట్టి గడ్డల్ బెడ్డల్ కరగ, జ్ఞాన నాగలి పట్టి దున్నుము, మనసు విషయ వాసనల ధూళిన్ పోవున్ కష్ట, నష్టముల కలుపు మొక్కల్ దుక్కిన్ తొక్కి తీయుము కలుపు తీగలన్...! |
| 200. | మానస మను సుక్షేత్రమున్ మదనమోహనుని నిల్పితి వేని బీజంబై సుమనోహర సుందర భరిత ఆ వాసుదేవుని నామ పరిమళంబులన్ వెదజల్లగన్ నీ బ్రతుకున్ నాడే ఫల భరితమా...! |
| 201. | పుణ్య ప్రధమౌచు ఆ పురుషోత్తమ వటవృక్షమున్ ఊడలు, వాడలై నీ నీడన్ పదుగురికిన్ పంచంగ పరమాత్మవై పరంధామమున్ అందంగ గలవు ఎందున్ లేడు ఆనందనందనుడున్....! |
| 202. | నాడున్ నేడున్ నమ్మి పిల్చిన నందనోధ్యాన వనముగ చేసి ఆ నందనందనున్ మీ మానస మందే నిల్పు ఎవ్వేళలన్ ఫలముకై పరిశ్రమించక తప్పదెన్నడున్, తప్పునా శ్రీధరుని పుణ్యప్రద, మోక్షప్రదములు నందన్ శ్రమ నందక పొందం గలవే ఈ పొద్దు శుభోదయంబులన్...! |
| 203. | గగన కుసుమం కాదే నాడున్ కార్యార్థి వైనన్, కమలాకాంతున్ నీ కన్నుల ముందే ప్రత్యక్షమా! ఆ ఘనా ఘన, నీల ఘన, సుందర మూర్తి నీ మనమున నిల్ప, నాడే ఘనమా...! |
| 204. | పిడికెడు అటుకులకున్ పిలిచి నిస్తి కడు సుఖప్రద జీవితమున్ నాడు కుచేలునకున్ నా సమకాలీకుడై గురు శుశ్రూషల్ చేసినందునన్...! |
| 205. | నాకుం చెందెడి అటుకులు తానేనాడో ఆరగించినన్ తన తప్పున్ తెలియంగ జెప్పి, మెవ్వరి సొమ్ము హరియించన్ దండించినన్ దగ్గరకు చేర్చి, నాదగు సొమ్మున్, నే పొంది నందునే తా పొందె సకల సౌఖ్యముల్ తప్పుల ఒప్పుగా జేసి తానేనాడు తరియింపక జేసితి బాల్య నెచ్చెలి నయిన నందునే...! |
| 206. | కనుకన్ ఎక్కడ ఏ సంబంధ మున్నన్ కార్యాచరణ రంగ మందున్ నే కాను బంధితున్ కర్మల నే నాచరించుచున్ మీ కర్మల ఖర్మం మీచే చేయించ కరిగించుచున్ కర్తనై, ధర్మ కర్తనై ప్రకృతి రీతులకున్, ఎదు రెదుర్కొనక యుగంబులు నడిపించితి యుగ కర్తనై...! |

| | |
|---|---|
| 207. | చేయించెడి వాడు ఆ ధర్మమున్ తప్పక ఉన్ననాడే, చేసెడి వారలు ధర్మాత్ములవుదురు<br>చేసితి ధర్మముల్, కర్మముల్ సాక్షాత్ వైకుంఠ వాసిని, తప్పించు కొనగ చూసితినే ఏ నాడైనన్...! |
| 208. | కనుకన్ — ఏ రామనామ తారక మైనన్ సాయిరామ భవతారక మైనన్ తప్పుడు పనులు పరి పరి చేసి<br>కమలాకాంతుని, కాంచెదనన్న నే కాంచెద నట్టే సల సల కాగు నీళ్లలో నిన్...! |
| 209. | పశ్చాతాప్త హృదయుడవై చేసిన తప్పులు సరిదిద్ది పదములు పడిన వాడినే పరిగ్రహింతు<br>నా అనుగ్రహమునకు అర్హులటంచున్...! |
| 210. | నిత్తునని, అభయం బిత్తునని అన్నా, నే అన్నానని తక్కువ చేసి మీరొక<br>చేతన్ తప్పులు చేయుచున్, మరియొక చేతన్ అభయం బడిగిన నే నిత్తునే వెర్రినై...! |
| 211. | అడిగిన వరంబిత్తునన్న ఆ సాయినాథుండు ఇవ్వడే అనిన తక్కువ కాదు నాకు<br>కొండ అద్దమందు కొంచెమై తోచినన్, తరుగునా ఏ నాటికిన్ కొండ అరంగుళమైనన్...! |
| 212. | తర్కం బేటికి నీకు, నాకున్ తర తరములు గడిచె కాలము ..<br>తప్పులిక చేయ నంచున్ పరితప్తుడ వవుదువేని చేసిన తప్పులు గాచి సరిదిద్దెద మీ జీవితాలన్...! |

ॐ ॐ ॐ